మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ
సంపుటి : 8
సంచిక : 37
పేజీలు : 3
ఆదివారం
24.08.2025

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికే ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in

## ఉద్యోగులపై 3, 6 నెలల్లో...
# విచారణ
### ఆరోపణలు రుజువైతే వెంటనే శిక్షలు అమలు
### ఉత్తర్వులు జారీచేసిన సిఎస్ కృష్ణారావు



**టి మీడియా, ఆగస్టు 23, హైదరాబాద్ బ్యూరో :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులపై విచారణలను వేగవంతం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చే సాధారణ ఫిర్యాదుల్లో శాఖాపరమైన అధికారులు మూడు నెలల్లో, తీవ్రమైన ఆరోపణల విషయంలో విచారణ కమిషన్లు ఐదారు నెలల్లో విచారణ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఆరోపణలు రుజువైతే వెంటనే శిక్షను ఖరారు చేయాలని సూచించింది. విచారణకు నిర్ణీత గడువు విధిస్తూ ఎవరైనా వేగంగా పూర్తిచేయడంలో నిర్లక్ష్యం విహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అందుకు సంబంధిత విచారణాధికారి/ సంస్థ బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొంది.క్రమశిక్షణ చర్యల కేసులను ప్రభుత్వ విభాగాల కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమీక్షించడంతో పాటు నిర్ణీత గడువు దాటిన తరువాత పెండింగ్ కేసుల వివరాల నివేదికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ముఖ్యమంత్రికి అందించాలని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమగ్ర మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీచేశారు. క్రమశిక్షణ చర్యల దస్త్రం ఏ అధికారి వద్దా మూడు రోజులకు మించి ఉండటానికి వీల్లేదని, మంత్రులకు పంపించాల్సిన కేసుల విషయంలో వారం రోజుల్లోనే ఆ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్దేశించారు.

**నిబంధనలు**

అక్రమాలు బయటపడిన తర్వాత సంబంధిత ఉద్యోగి/ అధికారిపై అభియోగాల నమోదులో జాప్యం చేయకూడదు. వెంటనే ప్రాథమిక విచారణ పూర్తిచేయాలి. తీవ్రమైన ఉల్లంఘనలు, అక్రమాలు జరిగాయని తేలితే అభియోగాలు నమోదు చేయాలి. కొన్ని సందర్భాల్లో జాప్యంతో అభియోగాల నమోదులో ఆ ఉద్యోగి/ పింఛనుదారు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారు. అభియోగాలు నమోదు చేసేటప్పుడు సాధారణ పదజాలంతో కాకుండా నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ స్పష్టమైన అభియోగాలు, తీవ్రత వివరాలు పేర్కొనాలి. అభియోగాలకు సంబంధించిన అన్ని అధారాలను విచారణాధికారి/ సంస్థ తనిఖీ చేసి, సాక్షులతో కూడిన వివరాలు నమోదు చేయాలి. వీటిని ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి ఇచ్చి, లిఖిత పూర్వక సమాధానం తీసుకోవాలి.ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి ఇచ్చిన సమాధానాన్ని సీనియర్ అధికారి ఆధ్వర్యంలో అన్ని రికార్డులతో పరిశీలించి సరిచూసుకోవాలి. తద్వారా చర్యలు తీసుకునేందుకు ముందుకు వెళ్లాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకోవచ్చు. లభించిన ఆధారాలు చర్యలకు సరిపోతాయో లేదో తెలుస్తుంది.ప్రజెంటింగ్ అధికారి ఆ విచారణ వివరాలను విచారణ సంస్థ ముందు సమగ్రంగా సమర్పించాలి. విచారణ ఎదుర్కొంటున్న



అధికారి కన్నా ప్రజెంటింగ్ అధికారి సీనియర్ అయి ఉండాలి.క్రమశిక్షణ చర్యల అధికారులు విచారణ సంస్థకు సకాలంలో రికార్డులు పంపించడం లేదు. అపాయింట్?మెంట్ ఆర్డర్ సహా అన్ని వివరాలు అడిగిన వెంటనే పంపాలి. విభాగాధిపతులు రికార్డులను సచివాలయ విభాగానికి పంపించే ముందు ఒకసారి పరిశీలించాలి. అత్యవసరం కాదన్నట్లు కిందిస్థాయి అధికారులు పక్కన పెట్టడం సరికాదు. కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఈ కేసులను వేగంగా పరిష్కరించాలి.అభియోగాలు ఎదుర్కొంటున్న అధికారిపై ప్రాథమిక, పూర్తిస్థాయి నివేదిక వచ్చిన ఏడాదిలోగా చర్యలు పూర్తిచేయాలి. ఒకవేళ తీవ్ర జాప్యం జరిగితే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత మంత్రికి పంపించి, నిర్ణీత గడువులోగా అనుమతి తీసకుని చర్యల తీసుకోవాలి.విశ్రాంత ఉద్యోగుల విషయాల్లో టీజీపీఎస్సీ నుంచి నివేదిక వచ్చిన వారం రోజుల్లో నిర్ణయం తీసుకుని పింఛనుపై పెనాల్టీ విధించాలి.భారీ సంఖ్యలో సాక్షుల విచారణ, రికార్డులు, తదితరాలను పిరశీలించాల్సిన సమయంలో సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగా లిఖితపూర్వక అనుమతులు తీసుకోవాలి. ఉద్యోగుల పదివీ విరమణ వయసును పరిగణనలోకి తీసుకుంటూ విచారణ వేగంగా పూర్తి చేయాలి.

**పాటించాల్సిన కాలవ్యవధి**

విచారణాధికారి/ సంస్థ నియామకం తరువాత రెండు వారాల్లోగా విచారణ తేదీ ఖరారు, అన్ని పత్రాల పరిశీలన పూర్తి చేయాలి.అభియోగాలు ఎదుర్కొంటున్న అధికారి ఇచ్చిన పత్రాల పరిశీలన 2 వారాల్లో పూర్తిచేయాలి. రెగ్యులర్ విచారణలో సాక్షులను విచారించేందుకు సమన్లజారీ, విచారణ తేదీ 2 వారాల్లోగా ఖరారు చేయాలి.

రోజువారీ విచారణ 2 వారాల్లో ముగించాలి.ప్రజెంటింగ్ అధికారి, అభియోగాలు ఎదుర్కొంటున్న అధికారి రెండు వారాల్లోగా విచారణాధికారికి రాతపూర్వకంగా వివరణను అందించాలి.విచారణ పూర్తయిన తరువాత నివేదికను విచారణ సంస్థ రెండు వారాల్లో సమర్పించాలి.విజిలెన్స్ కమిషన్? (టీవీసీ) సహకారంతో విచారణాధికారి నివేదిక పరిశీలనను వారంలో పూర్తి చేయాలి.అభియోగాలు ఎదుర్కొంటున్న అధికారి రాతపూర్వక స్టేట్?మెట్ను విచారణాధికారికి 15 రోజుల్లో అందించాలి.టీవీసీతో సంప్రదింపులు అవసరమైతే రెండు వారాల్లో, టీజీపీఎస్సీతో సంప్రదింపులు 2 వారాల్లో పూర్తి చేయాలి. అనంతరం క్రమశిక్షణ చర్యల్లో తుది ఆదేశాలను రెండు వారాల్లోగా జారీ చేయాలి.

---

## ఉత్తరాఖండ్‌లో..
# మరోసారి క్లౌడ్ బరస్ట్
### - పలువురు గల్లంతు




**టి మీడియా,ఆగస్ట్ 23, ఢిల్లీ బ్యూరో :** ఉత్తరాఖండ్‌ను మరోసారి భారీ వరదలు చుట్టుముట్టాయి. చమోలీ జిల్లాలో థరలీలో భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. దీంతో అనేక నివాసాలను వరద నీరు ముంచెత్తింది. వాహనాలు బురదలో కూరుకుపోయాయి. విద్యాసంస్థలను మూసివేశారు. వరదలు కారణంగా పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది.ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న ఎన్డీఆర్?ఎఫ్?, ఎస్డీఆర్?ఎఫ్? బృందాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. వరదల్లో చిక్కుకుపోయిన స్థానికులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. సగ్వారా గ్రామంలో శిథిలాల కింద ఓ యువతి చిక్కుకుపోయింది. భారీ వర్షాల కారణంగా చెప్డోలో ఒక వృద్ధుడు తప్పిపోయినట్లు సమాచారం.

**సీఎం ధామి స్పందన**

"చమోలీ జిల్లాలోని థరాలి ప్రాంతంలో క్లౌడ్?బరస్ట్ సంభవించిందనే విషాదకరమైన వార్త అందింది. జిల్లా యంత్రాంగం, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ, సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నారు. ఈ విషయంలో నేను స్థానిక పరిపాలనతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నాను. అందరి భద్రత కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రజలంతా సురక్షితంగా ఉండాలి" అని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్ వేదికగా తెలిపారు.

**ఇప్పటికే చాలా మంది మృతి**

ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటికే వర్షాల కారణంగా సంభవించిన విపత్తు వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది మంది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక అనుసంధాన రహదారులు మూసుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**మరో రెండు రోజులు వానలే వానలు**

వర్షాల కారణంగా నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఆగస్టు 22 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఆగస్టు 23న అంటే నేడు, కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. భారీ వర్షాల హెచ్చరిక దృష్ట్యా, సరిహద్దు జిల్లాల్లో ప్రధాన కార్యాలయాలతోపాటు పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.


---

# సూపర్ సిక్స్ సాధ్యం కాదన్నారు

- పారిశుద్ధ్య కార్మికులతో సీఎం ముఖాముఖి
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో పాల్గొన్నచంద్రబాబు

**టి మీడియా,ఆగస్టు 23, పెద్దాపురం :**


సంపద సృష్టించడం, ఆదాయాన్ని పెంచడం తమకు తెలుసని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదన్న సీఎం, తాను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారని, చేసి చూపించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. 40 వేల హెయిర్‌కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ఉచిత బస్సుతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు.స్వర్ణాంధ్ర కావాలంటే ఆలోచన విధానం మారాలి: అంతకుముందు కాకినాడ జిల్లా పెద్దాపురంలో పర్యటించిన చంద్రబాబు, స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. పెద్దాపురంలో మ్యాజిక్ డ్రెయిన్‌ను ప్రారంభించి, స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలలుగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర చేస్తున్నామని అన్నారు. స్వర్ణాంధ్ర కావాలంటే ఆలోచన విధానం మారాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అంటువ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్న సీఎం, వైఎస్సార్సీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందిగానీ, చెత్త మాత్రం తీయలేదన్నారు. అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తామని వెల్లడించారు.ఒక అనారోగ్య సమస్యతో కుటుంబమంతా ఇబ్బంది: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారని, సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలూ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి ఆదాయం పెరిగి ఆరోగ్యంగా ఉండాలనేదే తన ఏకైక కోరిక అని తెలిపారు. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలన్న సీఎం, చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యాన్ని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. నీరు కలుషితమైతే అనేక అంటువ్యాధులు ప్రబలుతాయని, ఒక అనారోగ్య సమస్య వస్తే కుటుంబమంతా ఇబ్బంది పడుతుందన్నారు.ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి: కొన్ని వ్యాధులకైతే లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్న సీఎం, ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పెద్దాపురంలో వంద పడకల ఆస్పత్రికి హామీ ఇస్తున్నానన్నారు. అన్ని రకాల వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం, సీ వీడ్‌తో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎవరిని అడిగినా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటున్నారని అన్నారు. లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని, అనేకమంది పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు.స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా చూశాం: పోలవరాన్ని పూర్తి చేసి 2027లో జాతికి అంకితం చేస్తామని, రాజధాని అమరావతి రూపురేఖలు మారుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటున్నామని, పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందన్నారు. కేంద్రం అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువస్తోందని, ఒక్కో ఇటుక పేరుస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతు న్నామని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా చూశామన్న సీఎం, విశాఖకు రైల్వే జోన్ వస్తోందన్నారు. పిల్లను ఇచ్చినా, తెచ్చుకోవాలన్నా పదిసార్లు ఆలోచిస్తామని అదే విధంగా రాష్ట్రం కోసం కూడా పదితరాల ముందుకు ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పదిసార్లు ఆలోచించి ఓటు వేయాలని, అప్పుడే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు.వాలంటీర్లు లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నాం: ఏ పార్టీ అధినేతకూ టీవీ, పేపర్ లేదని, ఒక్క జగన్‌కు మాత్రమే ఉందని, తప్పుడు వార్తలు రాసేందుకే పేపర్, టీవీ పెట్టుకున్నారని విమర్శించారు. నేరచరిత్ర ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి వచ్చారన్న సీఎం, అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదని, అందుకే బయట విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. హత్యలు, నేరాలు చేసేవారిని దగ్గరకు రానీయవద్దన్న సీఎం, మహిళల వ్యక్తిత్వంపై దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. వివేకా హత్య, కోడికత్తి, గులకరాయి పేరుతో డ్రామాలు ఆడారన్నారు. వైఎస్సార్సీపీ నిర్లక్ష్యం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని, చేసిన తప్పును ఇతరులపై నెట్టడం వాళ్లకు అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.



---

## అమెరికాకు పోస్టల్ సేవలను
# నిలిపివేసిన భారత్

- ప్రతీకార చర్యలకు కేంద్రం



**టి మీడియా,ఆగస్టు 23ఢిల్లీ బ్యూరో :** భారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికాపై కేంద్రం ప్రతీకార చర్యలకు దిగింది. అమెరికాకు పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా కొత్త నిబంధనలు కారణంగా ఆ దేశానికి వెళ్లే అన్ని రకాల పోస్టల్ వస్తువులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు తపాలా శాఖ వెల్లడించింది. ఆగస్టు 25 నుంచి అమలల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది.800 డాలర్ల విలువైన వస్తువులపై సుంకాల మినహాయింపును ఉపసంహరించనున్నట్లు జులై 30న యూఎస్ ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్?ను జారీ చేసింది. అది ఆగస్టు 29 నుంచే అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, 100 డాలర్ల వరకు విలువైన బహుమతి వస్తువులపై సుంకాల మినహాయింపు కొనసాగుతుందని పేర్కొన్నాయి. కాగా, ఆగస్టు 15న సీబీపీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ క్వాలిఫైడ్ పార్టీలు గుర్తింపు ప్రక్రియ, అలాగే సుంక వసూలు, చెల్లింపు విధానంపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికాకు వెళ్లే విమానయాన సంస్థలు ఆగస్టు 25 తర్వాత పోస్టల్ పార్శిల్స్?ను తీసుకెళ్లేందుకు నిరాకరించాయి. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఆగస్టు 25 నుంచి అమెరికాకు వెళ్లే అన్ని రకాల పోస్టల్ సేవలను తాత్కాలింకగా నిలిపివేస్తున్నట్లు నిర్ణయించింది.అయితే, ఇప్పటికే పార్శిల్?లను బుక్? చేసుకొని ఉంటే ఆందోళ చెందాల్సిన అవసరం తపాలా శాఖ పేర్కొంది. ఇప్పుడు పంపలేని పార్శిల్?కు పోస్టేజ్ రీఫండ్ ఇస్తామని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. వీలైనంత త్వరగా పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అధికారిక ప్రకటనలో పేర్కొంది.ఇక రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించారు. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

# ప్రైవేట్ అంబులెన్స్‌ల వసూల్ దందా

- **మృతులను తరలించడానికి వేలకు వేలు వలు**
- **సాధారణ అద్దె రూ.1500లు రూ.3 వేలు డిమాండ్**

**టీ మీడియా, ఆగస్టు 23 వరంగల్:**

ఎంజీఎం హాస్పిటల్? కేంద్రంగా ప్రైవేటు అంబులెన్స్‌ల నిర్వాహకులు పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. చావుబతుకుల మధ్య ఉన్న రోగుల పట్ల కనీస మానవత్వం కూడా చూపకపోవడం దురదృష్టకరం. ఎంజీఎం నుంచి ఇతర ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి మృతులను వారి ఇళ్లకు తరలించడానికి వేలకు వేలు డిమాండ్? చేసి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా అంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాల నిర్వాహకులకు కలిసివస్తోంది.ఎమర్జెన్సీ వార్డుకు ప్రతిరోజు మధ్యాహ్నం తర్వాత ప్రమాద కేసులతో పాటు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో సుమారుగా 800 మంది వరకు రోగులు వస్తుంటారు. ఆ సమయంలో కీలక డిపార్ట్?మెంట్? డాక్టర్లు ఉండటంలేదు. బాధితులు మెరుగైన వైద్యం కోసం హనుమకొండ, హైదరాబాద్‌లోని పెద్ద పెద్ద ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించడానికి ప్రైవేటు అంబులెన్స్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది.

35 కిలో మీటర్ల దూరం ఉన్న నర్సంపేటకు మృతదేహం తరలింపునకు సాధారణ అద్దె రూ.3000 ఉంటుంది. డ్రైవర్లు కమీషన్లను కలుపుకొని రూ.5 వేలకు పైగా డిమాండ్? చేసి వసూలు చేస్తున్నారు. భద్రాచలం వంటి దూరప్రాంతాలకేతే ఇక చెప్పనక్కర్లేదు రూ.40 వేలకు పైనే తీసుకుంటున్నారు.ఎంజీఎం హాస్పిటల్? నుంచి హనుమకొండకు వెళ్లడానికి సాధారణ కిరాయి రూ.1500 ఉంటుంది కానీ ఇక్కడి అంబులెన్స్?లో ఉండే వైద్య సిబ్బందికి కమీషన్ కలుపుకొని రూ.3 వేలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో కార్పోరేట్? హాస్పిటల్?కు వెళ్లడానికి వెంటిలేటర్ ఉన్న అంబులెన్స్‌కు రూ.15 వేలకు వరకు లాగుతున్నారు. రాత్రి సమయం అయితే ఇక వారు అడిగినంత ఇవ్వాల్సిందే.

**కమీషన్ల కోసం కక్కుర్తి**

ఎంజీఎం హాస్పిటల్?లో ప్రతిరోజు సాధారణంగా 20 నుంచి 30 మంది ట్రీట్?మెంట్? పొందుతూ మరణిస్తుంటారు. కనీసం 5 మృతదేహాలను ప్రభుత్వ పార్థివ వాహనంలో వారి స్వస్థలాలకు ఉచితంగా తరలించినా మిగిలినవారు ప్రైవేటు అంబులెన్సులలో వెళ్లాల్సిందే. ఇక్కడ వార్డుల వారీగా పనిచేసే మెడికల్ సిబ్బంది అంబులెన్స్‌ల నిర్వాహకులు, డ్రైవర్లకు సమాచారం ఇచ్చి రూ.500 నుంచి రూ.1000 వరకు కమీషన్లు దండుకుంటున్నారు. నిర్వాహకులు ఆ మొత్తాన్ని అమాయక బాధితుల నుంచి తీసుకుంటున్నారు.

**అడ్డా అక్కడే :** ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులు ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలోనే అడ్డా పెట్టారు. వారంతా ఆసుపత్రికి సంబంధించిన డ్రైవర్లకు చెందిన గదిలోనే ఉంటున్నా అధికారులెవరూ పట్టించుకున్నా పాపనా పోలేదు. ఆసుపత్రిలో పనిచేసే డ్రైవర్లు, ఇతర సిబ్బందితో పాటు కొంతమంది డాక్టర్?ల నర్సింగ్ హోమ్‌లకు చెందిన అంబులెన్స్‌లు కూడా ఉంటాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 700 వరకు అంబులెన్సులుండగా అందులో వందకుపైగా ఆసుపత్రి చుట్టూ మెయిన్? రోడ్డుపై, ఆసుపత్రి లోపలే పార్కింగ్‌లో ఉంటాయి. ఈ దందాలో ప్రముఖ ప్రైవేటు హాస్పిటల్స్? వాహనాలు కూడా ఉన్నాయి.



# బాత్రూమ్‌లోనే బతుకు పోరాటం..

- **ఇల్లు లేక దీనస్థితిలో వృద్ధురాలు**

**టి మీడియా, ఆగస్టు 23, జగదేపూర్ :**



నా అనే వాళ్ళు లేకపోతే అది ఎంతో కష్టమో అనుభవించే వారికే తెలుస్తుంది. ఉండడానికి ఇల్లు లేక.. ఉన్న పెంకుటిల్లు కూలిపోవడంతో, ఇల్లు కట్టుకునే స్థోమత లేక తనకున్న బాత్రూమ్‌లోనే నివాసం ఉంటుంది ఓ వృద్ధురాలు. సిద్దిపేట జిల్లా జగదేపూర్ మండలం పీర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి బాలమ్మ %-% చంద్రయ్య దంపతులు చిన్న పెంకుటింటిలో నివాసం ఉండే వారు. భర్త చంద్రయ్య 13 సంవత్సరాల క్రితం చనిపోవడంతో బాలమ్మ ఒంటరిదయ్యింది. కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. కొన్నేళ్ల క్రితం తనకున్న పెంకుటిల్లు కూడా కూలిపోవడంతో నివాసం ఉండడానికి నిలువ నీడ లేకుండా పోయింది. ఇల్లు కట్టుకొనే స్థోమత లేకపోవడంతో బాత్రూంలోనే జీవనం కొనసాగిస్తూ వస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినా తనకున్న స్థలంలో ఇల్లు కట్టుకునే స్థోమత కూడా బాలమ్మకు లేకపోయింది. ప్రభుత్వం చొరవ తీసుకుని తనకు ఒక్క చిన్న ఇల్లు కట్టించాలని ఆవేదన వ్యక్తం చేస్తుంది. నిలువ నీడ లేక బాత్రూమ్‌లో జీవనం కొనసాగిస్తున్న బాలమ్మకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు.

# సహస్ర ఇంటికి ఎస్సీ, ఎస్టీ కమిషన్

**టి మీడియా,ఆగస్టు 23,హైదరాబాద్:**



నిన్న హత్యకు గురైన కూకట్‌పల్లిలోని సహస్ర ఇంటికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ వచ్చింది. ఘటనాస్థలిని పరిశీలించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సీఎంతో మాట్లాడి బాలిక కుటుంబ సభ్యులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తుపై పూర్తి నమ్మకం ఉందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు.ఇలాఉండగా, ఈ ఉదయం హైదరాబాద్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. పీఎస్ ఎదుట కూకట్‌పల్లిలో హత్యకు గురైన సహస్ర పేరెంట్స్, బంధువులు బైఠాయించారు. అసలైన దోషులను తప్పించారంటూ ఆరోపించారు. నిందితుడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. సహస్రని తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోధించారు. 'నా కూతుర్ని హత్య చేసినట్లు ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి.' అని సహస్రని తల్లి వాపోయింది.ఇలా ఉంటే, సహస్ర తండ్రి కృష్ణ సంచలన ఆరోపణలు చేశారు. 'క్రికెట్ బ్యాట్ కోసం కాదు, ఇంట్లోని డబ్బు కోసమే బాలుడు వచ్చాడు. సహస్ర హత్య వెనుక బాలుడి తల్లిదండ్రుల ప్రమేయం ఉంది. న్యాయం జరగకపోతే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటాం. కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నట్టు అనుమానం ఉంది. పోలీసులు మరోసారి దర్యాప్తు చేయాలి' అని సహస్ర తండ్రి కృష్ణ డిమాండ్ చేశారు.

## వేస్ట్ మేనేజెమెంట్ షేడ్‌కు స్థల పరిశీలన

**టి మీడియా,ఆగస్ట్ 23,పెబ్బేరు:**



ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ కొరకు స్థల పరిశీలన చేసిన అధికారులు అధికారి సర్వేయర్ వెంకట లక్ష్మి మేదం ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పా నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, 12 వార్డు ఇంచార్జి రాములు యాదవ్ గారు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ ,ఫీల్డ్ సర్వేలు తదతిరులు పాల్గొనగలరు.

## మంచినీళ్ల ట్యాంకులో పురుగుల మందు కలిపిన టీచర్

**టీ మీడియా, ఆగస్టు 23 ,భూపాలపల్లి:**



ప్రిన్సిపల్‌పై కోపంతో మంచినీళ్ల ట్యాంకులో పురుగుల మందు కలిపాడో టీచర్. ఆ నీళ్లు తాగిన విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. భూపాలపల్లి పట్టణంలో సుభాష్ కాలనీలో ఉన్న అర్బన్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో కలుశుత నీరు తాగడంతో 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం రవ్వతో చేసిన టిఫిన్‌ను తిన్న తర్వాత వారంతా వాంతులు చేసుకున్నారు. దీంతో పాఠశాల సిబ్బంది వారిని జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించారు. ప్రిన్సిపల్ ఫిర్యాదుతో కలెక్టర్‌తోపాటు ఎస్పీ విచారణ చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయిపాఠశాలలోని ఆర్వోప్లాంట్ కు సంబంధించిన కెమికల్స్ ద్వారా తాగునీరు ఏమైనా కలుషితమైందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు డీఎంహెచ్ఓ గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. తాగునీటిని ఓ బాటిల్ లో శాంపిల్ తీసి పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటనర్సయ్యపై కోపంతో మంచినీళ్ల ట్యాంక్‌లో ఉపాధ్యాయుడు రాజేందర్ పురుగుల మందు కలిపినట్లు గుర్తించారు. దీంతో రాజేందర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిని విచారిస్తున్నారు.

## యూరియా కొరతను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం

**టి మీడియా,ఆగస్టు 23,ఎండపల్లి :**



యూరియా కొరతను వెంటనే తీర్చి రైతులను ఆదుకోవాలని మండల కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి రైతులను మోసం చేస్తుందని, మండలంలో యురియా అందక రైతులు రాత్రానక పగలనక ఫెటిలైజెర్ దుకానాలవద్దపడిగాపులు కాస్తున్నారని,ఎన్ని ధర్నాలు రాస్తారోకోలు చేసిన రాష్ట్రముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, వ్యవసాయ శాఖ మంత్రి యురియా కొరత లేదని చెప్పడం భాధాకరం అని, ఎన్ని సార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం బాధాకరమణి ఇ కొరత ఇలాగే కొనసాగుతే రాష్ట్ర వ్యాప్తంగా భాజపా ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఈ కార్యక్రమలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కొమ్మురాంబాబు,మండల అధ్యక్షులు రావు హన్మంత రావు,ప్రధాన కార్యదర్శి మెడిపెల్లి,రాజశేఖర్,ఉపాధ్యక్షులు గోపినవేని గంగాచలం,మండల కార్యదర్శి మామిడిపెల్లి రమేష్,భూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# డబ్బుల కట్టల గుట్టలు..

- **కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్ట్..**

**టి మీడియా,ఆగష్టు 23,గ్యాంగ్‌టక్ :**



ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శనివారం కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్రను అక్రమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో ప్రమేయం ఉన్న ఆరోపణలపై గ్యాంగ్‌టక్‌లో అరెస్ట్ చేసింది.కేసీ వీరేంద్ర తన సహచరులతో కలిసి సిక్కింలోని గ్యాంగ్‌టక్‌కి వెళ్లి, అక్కడ ఒక క్యాసినో కోసంభూమినిలీజ్‌తీసు కునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. . ఆ సమయంలోనే అరెస్టయినట్లు తెలుస్తోంది.ఈడీ 30 ప్రాంగణాల్లో తనిఖీలు చేసింది. ఆ తర్వాత వీరేంద్రను అరెస్ట్ చేసింది. ఆ తనిఖీల్లో రూ.12 కోట్లు నగదు, దాదాపు రూ.కోటి విదేశీ కరెన్సీ, రూ 6 కోట్లు విలువైన బంగారు ఆభరణాలు, సుమారు 10 కిలోల వెండి వస్తువులు, 4 వాహనాలను ఈడీ స్వాధీనం చేసుకుం అలాగే, 17 బ్యాంకు ఖాతాలు, 2 బ్యాంకు లాకర్లను ఈడీ ఫ్రీజ్ చేసింది. వీరేంద్ర సోదరుడు కేసీ నాగరాజ్, కుమారుడు పృథ్వీకి చెందిన ఇళ్లు, ఆఫీసుల నుంచి ఆస్తులకు సంబంధించిన పత్రాలను ఈడీ స్వాధీనం చేసుకుంది.వారు దుబాయ్ నుంచి ఆన్‌లైన్ గేమింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.వీరేంద్రను అరెస్ట్ చేశాక గ్యాంగ్‌టక్ మేజిస్ట్రేట్ ముందు ఆయనను అధికారులు హాజరుపర్చారు. పప్పీ'స్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీ'స్ క్యాసినో ప్రైడ్, ఓషన్ 7 క్యాసినో, బిగ్ డాడీ క్యాసినోల్లో ఈడీ తనిఖీలు చేసింది.తనిఖీల్లో నిందితుడు (కేసీ వీరేంద్ర) అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్లు నడుపుతున్నట్లు తేలింది. అంతేగాక, నిందితుడి సోదరుడు కేసీ తిప్పేస్వామి దుబాయ్ నుంచి 3 వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్నాడు. డైమండ్ సాఫ్టెక్, టీఆర్ఎస్ టెక్నాలజీస్, ప్రైమ్9టెక్నాలజీస్ గా వాటిని గుర్తించారు. ఇవి కాల్ సెంటర్లు, గేమింగ్ వ్యాపారానికి సంబంధించినవని అధికారులు చెప్పారు.


# పింఛన్లు రద్దు విధానాన్ని విరమించుకోవాలి

- **సిఐటియు డిమాండ్**

**టి మీడియా,ఆగస్టు 23,అన్నమయ్య :**




అర్హులైన వికలాంగుల పింఛన్లు రద్దు చేసే విధానాన్ని ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలని, అన్నమయ్య జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల మండల కన్వీనర్ కర్రతోటి.హరి నారాయణ, రైల్వే కోడూరు సిఐటియు ఆఫీసులో విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు. వికలాంగులు పింఛన్ దారులు అనర్హులు పేరుతో నిజమైన వికలాంగులకే పింఛన్ రద్దుకు నోటుసులు ఇచ్చారని నోటుసులు అందుకున్న వారు ఒక్కరు కూడా అనర్హులు లేరన్నారు. అనార్హులకి, రద్దు చేస్తే అభ్యంతరం లేదని, నిజమైన వికలాంగులకు, నోటీసులు ఇచ్చారన్నారు. తిరిగి డాక్టర్ సర్టిఫికేట్ తెస్తేనే పింఛన్ అని చెప్తున్నారు అన్నారు. అనర్హులైన వారికి ఒక్కరికి కూడా నోటుసులు ఇవ్వలేదన్నారు. అనర్హులను గ్రామాల్లోనే గుర్తించి గ్రామ సచివాలయం లోనే పింఛన్లు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామాల్లోనే నిజమైన అనర్హులని గుర్తించి వారి పింఛన్లు రిపోర్ట్ ఇచ్చిన డాకర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలన్నారు . 40% ఉంటేనే పెన్షన్లు ఇస్తున్నారని, 30% ఉన్న, నిరుద్యోగులు అయితే పెన్షన్లు ఇవ్వాలని కోరారు. పెన్షన్లు, ఎన్డీఏ కూటమి, దయాదక్షిణాలతో ఇవ్వలేదని, వికలాంగుల పోరాటంతోనే, సామాజిక పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. దాదాపు లక్ష మందికి, నోటీసులు ఇచ్చారన్నారు. వారికి పెన్షన్ వచ్చే పరిస్థితి లేదన్నారు. ఎవరైనా అనర్హులు ఉన్నారని ఫిర్యాదు చేస్తేనే, విచారించి, నోటీసు వాళ్ళన్నారు. ఏ విచారణ లేకుండా, నోటీసులు, నిజమైన వికలాంగులకు, ఇవ్వడంతో, వికలాంగులు ఆందోళనలో ఉన్నారని భయభ్రాంతులకు గురయ్యారని, ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు కూడా, పెన్షన్ తీసే అధికారం ప్రభుత్వానికి లేదని, కొత్తవారికి, అర్హులకు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. నిజమేన పెన్షన్ దారులు అర్హులకు ప్రభుత్వం పింఛన్లు రద్దుకోసం ఇచ్చిన నోటుసులు వెంటనే రద్దుచేసి సెప్టెంబర్ నెల నుండి పింఛన్లు సక్రంగా పంపిణి చేయాలన్నారు. ఓ పక్క నిరుద్యోగంతో, మరోపక్క అంగవైకల్యం వికలాంగులు పని లేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు



# ఈ గజిబిజి తీగలతో ప్రజల ప్రాణాలకే ముప్పు

- **ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విద్యుత్ సంస్థలు**

**టి మీడియా, ఆగస్టు 23, హైదరాబాద్ బ్యూరో :**

కరెంటు స్తంభాలపై అనధికార కేబుళ్లను (వైర్లను) తొలగించకున్నట్లయితే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు వెల్లడించాయి. అనుమతి లేకుండా వేసినవాటినే తొలగిస్తున్నామని నిబంధనల మేరకు ఉన్న కేబుళ్లను తొలగించడంలేదని డిస్కంలు స్పష్టంచేశాయి. గ్రేటర్ హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్రంలోని పలుచోట్ల కరెంటు స్తంభాలపై నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను వేశారు. ఆప్టికల్ ఫైబర్, కో-యాక్సిల్ (లోపల మెటల్ కండక్టర్‌తో ఇన్సులేషన్ ఉన్న) కేబుళ్లను ఇంటింటికీ వేసేందుకు విద్యుత్? స్తంభాలను ఆసరాగా వాడుతున్నారు. వీటి తొలగింపుపై వివాదం ఏర్పడటంతో వాస్తవాలను వివరిస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి శుక్రవారం నివేదిక ఇచ్చాయి. అందులోని ముఖ్యాంశాలివి.హైదరాబాద్ నగరంలో దాదాపు 20 లక్షల కరెంటు స్తంభాల్లో కేవలం 1.73 లక్షలకే కేబుళ్లు వేయడానికి మాత్రమే కంపెనీలు అనుమతి తీసుకున్నాయని డిస్కంలు వెల్లడించాయి. రూల్స్? ప్రకారం కేబుళ్లను వేసినప్పుడు ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా స్తంభాలపై గుర్తించేందుకు రంగు(పెయింటింగ్) వేయాల్సి ఉంటుందని వివరించాయి. వాటిపై బ్యాక్‌హాల్ ఎక్విప్‌మెంట్ లాంటి అదనపు పరికరాలను ఏర్పాటు చేయకూడదని వివరించాయి.సమీపంలోని లైన్ల నుంచి విద్యుత్ సరఫరాను నేరుగా కేబుళ్లకు కనెక్ట్ చేయకూడదు.అనుమతించిన ఎత్తు(18 అడుగుల) కన్నా కిందికి 5 అడుగుల ఎత్తులో కూడా వదులుగా ఉండే విధంగా కేబుళ్లు వేస్తున్నారు. హెవీ వెహికల్స్? వెళ్లే సమయంలో వాటికి వైర్లు తగులుతున్నాయి.కేబుల్ ఆపరేటర్లు కొత్త కనెక్షన్లు ఇచ్చిన ప్రాంతాల్లో ముందుగా డిస్కంల అనుమతి తీసుకోకుండానే కరెంట్? పోల్స్?పై కేబుళ్లు వేస్తున్నారు. అంతకుముందు అక్కడే ఉన్న పాత/ఉపయోగించని కేబుళ్లను మాత్రం తొలగించట్లేదు.ఆపరేటర్లు వృథాగా వదిలేసిన పాత కేబుళ్లు కిందకు వేలాడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారుతున్నాయి. కరెంటు స్తంభాలు ఎక్కుతున్న డిస్కం సిబ్బంది కేబుల్ బండిళ్లలో కాలు చిక్కుకొని పడిపోయిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.అనుమతి తీసుకున్నవారు, తీసుకోనివారు అందరూ ఒకే రకమైన నలుపురంగు కేబుల్స్?ను ఉపయోగిస్తుండటంతో సమస్యగా మారింది. అనుమతి పొందిన, వాడకంలో ఉన్న కేబుళ్లను సులభంగా గుర్తించేందుకు వాటిపై ప్రత్యేక రంగు వేయాల్సి ఉంటుంది. లేదా ప్రత్యామ్నాయ గుర్తింపు చిహ్నాలు ఉంచాలి.ఆపరేటర్లకు చెప్పినప్పటికీ : అనధికారికంగా వేసిన కేబుళ్లను తొలగించాలంటూ 2024 జులై నుంచి దాదాపు ఆరుసార్లు 32 కంపెనీల ఆపరేటర్లతో మీటింగ్స్? నిర్వహించి కోరినప్పటికీ స్పందించలేదని దక్షిణ డిస్కం(దక్షిణ విద్యుత్? పంపిణీ సంస్థ) సీఎండీ ముషారఫ్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా గత్యంతరంలేని పరిస్థితుల్లోనే కేబుళ్ల తొలగింపు ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు.కేబుళ్ల ఏర్పాటులో నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు రాష్ట్రంలో అనేక చోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల ఏర్పాటులో నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్ రామంతాపూర్?లో ఐదుగురి మృతికి కూడా ఇలా రోడ్డుకు అడ్డంగా లాగిన టీవీ కేబుల్ తెగి విద్యుత్ ?లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. ఇలాంటి కేబుళ్ల ఏర్పాటులో చాలామేర ఆపరేటర్లు కనీస నిబంధనలు కూడా పాటించడం లేదని డిస్కంల(విద్యుత్ పంపిణీ సంస్థ) అధ్యయనంలో అధికారులు గుర్తించారు.

## అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

- **మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

**టి మీడియా,ఆగష్టు 23,హన్వాడ :**




బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్) మహబూబ్ నగర్ మండల యూరియా పంపిణీకేంద్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు కష్టాల్లో ఉన్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల ఇస్తే కనీసం మంచి నీళ్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇచ్చే నీళ్లు సరిగ్గా క్లోరినేషన్ చేయడం లేదని మండిపడ్డారు. యూరియా కోసం వచ్చిన రైతుల పట్ల చులకనగా మంత్రులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు వేదికలు కట్టిందని, కరెంటు , యూరియా, విత్తనాలు సకాలంలో ఇచ్చిందని గుర్తు చేశారు.

**బాధ్యత లేకుండా మాట్లాడుతున్న మంత్రి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో నెలకొన్న పరిస్థితులను మళ్లీ కాంగ్రెస్ హయాంలో చూస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రైతులను పంపిస్తు క్యూ లైన్‌లో నిలబెడుతున్నారని మంత్రి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ మంత్రి తిరిగితే తెలుస్తదని సూచించారు. అధికారం ఉంది కదా ఏది పడితే అది మాట్లాడవద్దని హితవు పలికారు.ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద ఒక వ్యక్తి మూర్ఛ వచ్చి పడి పోయిండు. అంబులెన్సుకు ఫోన్ చేస్తే సమయానికి రాలేదు. చనిపోతే ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. రామగుండంలో ఫ్యాక్టరీ చెడిపోతే కూడా పట్టించుకో లేదని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. నాటు వేసిన 10 రోజుల్లో యూరియా వేయకుంటే దిగుబడి తగ్గుతదని, దీంతో రైతులు నష్ట పోయే ప్రమాదముందని అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ఉచితంగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.వర్షాలకు, యూరియా కొరతతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు 90 శాతం పూర్తయ్యాయని, మిగతా పది శాతం పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని కాంగ్రెస్‌పై విరుచుకు పడ్డారు. మాజీ మంత్రి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్ రెడ్డి, మల్లు నర్సింహా రెడ్డి, కొండ లక్ష్మయ్య, చెన్నయ్య, జంబూలయ్య, రాఘవేందర్ గౌడ్, సుధాకర్ ఉన్నారు.

## వృద్ధుడు ఆత్మహత్య

**టి మీడియా,ఆగష్టు 23,ఎండపల్లి:**



కొండాపూర్ గ్రామానికి చెందిన మృతుడు ఇప్పల రాజయ్య తండ్రి పోచయ్య 61,కులం తెనుగు ఆరోగ్య సమస్యలతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొని తనువు చలించాడు.మృతుడు గత సంవత్సరం నుండి హైబిపీ,కిడ్నీసంబంధించిన వ్యాధితో బాదపడుతు చికిత్స కోసం కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పటల్ వద్ద చికిత్స చేయించుకుని మందులువాడుతున్నాడు,కానీ వ్యాధులు నయం కాకపోడం లేదని ఈ మందులు వాడటం కన్నా చావడం మంచిదని తరుచు ఇంట్లో చెప్పేవాడు అని శనివారం ఉదయం మృతుడు తన భార్యతో పొలం పనులకు వెళ్లి,తన భార్య పొలం పనులు చేస్తుండగా ఆదే అదునుగా చూసుకొని మృతుడు అక్కడే ఉన్న టేకు చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు.భార్య ఇప్పల పెద్ది రాజమ్మ పిర్యాదు మేరకు ఎస్సై ఉమాసాగర్ కేస్

# ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గ్రీన్‌ఫీల్డ్ రహదారి

- 464 కిలోమీటర్లు , 6 వరుసలు
- విశాఖపట్నం-రాయ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్

**టి మీడియా,ఆగస్టు 23, విశాఖపట్నం :**
ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల మధ్య సౌకర్యవంతమైన రవాణా లక్ష్యంగా చేపట్టిన హరిత జాతీయ రహదారి నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ రహదారి విశాఖపట్నం-రాయ్‌పూర్ మధ్య ఆరు వరుసల ఎకనామిక్ కారిడార్, ఎక్స్‌ప్రెస్ హైవే ఎన్.హెచ్ 130 సీడీగా రూపుదిద్దుకుంటోంది.దూరాభారాన్ని తగ్గించేందుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా 20 వేల కోట్ల రూపాయల ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో కేంద్రం ఈ రహదారిని చేపట్టింది. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయగా, వచ్చే ఏడాది ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హరిత జాతీయ రహదారి నిర్మాణం ఎక్కడి నుంచి ఎక్కడికి జరుగుతోంది, దీని నిర్మాణం తీరు, అంతర్గత మార్గాలు, రహదారి ప్రత్యేకతలు, ప్రారంభం అనంతరం చేకూరే ప్రయోజనాలను ఈ కథనంలో తెలుసుకుందాం.గ్రీన్ ఫీల్డ్ హైవే అనకాపల్లి జిల్లా సబ్బవరం వద్ద కోల్?కతా-చెన్నై జాతీయ రహదారి నుంచి మొదలై విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల మీదుగా వెళుతుంది. ఏపీలో 100 కిలోమీటర్లు నాలుగు ప్యాకేజీలుగా, ఒడిశాలో 241 కిలోమీటర్లు 11 ప్యాకేజీలుగా, ఛత్తీస్‌గడ్‌లో 123 కిలోమీటర్లు 3 ప్యాకేజీలుగా కలిపి మొత్తం 464 కిలోమీటర్లు 18 ప్యాకేజీలుగా పనులు చేస్తున్నారు.



### నాలుగు ప్యాకేజీలుగా పనులు

ఉమ్మడి విజయనగరం జిల్లాలో 99.629 కిలోమీటర్ల రహదారి పనులను నాలుగు ప్యాకేజీలుగా చేపట్టారు. ప్యాకేజీ-1 కింద పార్వతీపురం మన్యం జిల్లాలోని పాచిపెంట మండలం ఆలూరు నుంచి మెంటాడ మండలం జక్కువ వరకు, ప్యాకేజీ-2లో జక్కువ నుంచి విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కొర్లాం వరకు, ప్యాకేజీ-3లో కొర్లాం నుంచి కొత్తవలస మండలం కంటకాపల్లి వరకు, ప్యాకేజీ-4 కింద కంటకాపల్లి నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకు పనులు చేపట్టారు.రహదారి పనుల్లో ప్యాకేజీ-3లో పూర్తిగా, ప్యాకేజీ-2లో కొన్ని మినహా పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం ప్యాకేజీ-1, ప్యాకేజీ-4లో వంతెన పనులు జరుగుతున్నాయి. ప్యాకేజీ-4లో నాలుగు కిలోమీటర్ల రహదారి పనులు మిగిలి ఉన్నాయి. అంతర్గత మార్గాలకు భూసేకరణలో కొత్తవలస మండలంలో కొంత భూమిపై కోర్టు వివాదం నెలకొంది. ఏపీలో 90శాతం పనులు పూర్తయ్యాయి. ప్యాకేజీ 2, 3, 4ల్లో భూసేకరణ సమస్యల కారణంగా 2.5కిలోమీటర్ల మేర పనులు నిలిచిపోయాయి. కోర్టు కేసులు ఉండటంతో భూసేకరణ పెండింగ్ లో ఉంది.

### ఐదు చోట్ల అంతర్గత మార్గాలు :

విశాఖపట్నం-రాయ్‌పూర్ యాక్సెస్ కంట్రోల్ హైవే ఆరు వరుసలతో నిర్మిస్తున్నారు. సబ్బవరం వద్ద ఈ హైవే కోల్?కత్తా-చెన్నై హైవేలో కలిసేచోట టంప్రెట్ ఇంటర్ ఛేంజ్ నిర్మిస్తున్నారు. ఈ రహదారికి సర్వీస్ రోడ్లు ఉండవు. రాష్ట్ర పరిధిలో ఆరు చోట్ల మాత్రమే ఈ హైవేలోకి ప్రవేశించేందుకు, హైవే నుంచి బయటకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలో ఐదు చోట్ల అంతర్గత మార్గాలు సిద్ధమయ్యాయి.ఇందులో కొత్తవలస మండలంలో దత్తి, చిన్నిపాలెం, ఉత్తరాపల్లి మధ్య, జామి మండల కేంద్రం వద్ద, గంట్యాడ మండలంలోని కొర్లాం, కొండ తామరాపల్లి, బురుడు మధ్య, మెంటాడ మండల కేంద్రం, చిట్టయ్యవలస మధ్య, గజపతినగరం మండలంలోని కొనిస, పాచిపెంట మండలంలోని మాతుమూరు, సారాయివలస, గురివినాయుడు పేట మధ్య ఇంటర్ ఛేంజింగ్ మార్గాలకు అవకాశం కల్పించారు.

### పెట్రోల్ బంకులు, హెూటళ్లు, విశ్రాంత గదుల ఏర్పాట్లు

హరిత జాతీయ రహదారి మార్గంలో వంతెనలున్న ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి రెండు కిలోమీటర్ల దూరానికి ఒక చోట టెలిఫోన్ సదుపాయం కల్పించారు. వీటితో పాటు సౌరశక్తితో పనిచేసే సీసీ కెమెరాలూ అమర్చారు. రహదారి డివైడర్ పై పూల మొక్కలు నాటారు. అయితే టోల్ ప్లాజాలు ఉన్న ప్రాంతాల్లోనే రాష్ట్ర రహదారుల్లోకి వెళ్లేందుకు, జాతీయ రహదారిపైకి వచ్చేందుకు వీలు ఉంటుంది. వీటి వద్ద పెట్రోల్ బంకులు, హెూటళ్లు, విశ్రాంత గదులు ఏర్పాటు చేస్తారు. కొత్తవలస మండలంలో గులివిందాడ వద్ద, పాచిపెంట మండలంలోని కొటికిపెంట, కేసలి మధ్య ప్రయాణికులు, వాహన చోదకులకు వసతులు కల్పిస్తారు. ఈ రెండు చోట్ల ప్రవేశాల వద్ద టోల్ ఫీజు వసూలు చేస్తారు. రహదారిపై ఎంత దూరం ప్రయాణిస్తే అంత దూరానికే రుసుం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.భూమిపై కోర్టు వివాదం : విశాఖపట్నం-రాయ్‌పూర్ యాక్సెస్ కంట్రోల్ హైవేను ఈ ఏడాది అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నిర్ణయించినా, కొన్ని అడ్డంకులు నెలకొన్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్యాకేజీలు ఆలస్యంగా మొదలయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 4ప్యాకేజీ పనుల్లో ప్యాకేజీ-3లో పూర్తిగా, ప్యాకేజీ-2లో కొన్ని మినహా రహదారి పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం ప్యాకేజీ-1, ప్యాకేజీ-4లో వంతెన పనులు జరుగుతున్నాయి. ప్యాకేజీ-4లో నాలుగు కిలోమీటర్ల రహదారి పనులు మిగిలి ఉన్నాయి. అంతర్గత మార్గాలకు భూసేకరణలో కొత్తవలస మండలంలో కొంత భూమిపై కోర్టు వివాదం నెలకొంది.జాతీయ రహదారి పనులు ఏపీలో 90శాతం పనులు పూర్తయ్యాయి. ప్యాకేజీ 2,3,4ల్లో భూసేకరణ సమస్యల కారణంగా 2.5కిలోమీటర్ల మేర పనులు నిలిచిపోయాయి. కోర్టు కేసులు ఉండటంతో భూసేకరణ పెండింగ్‌లో ఉంది. ఈ సమస్య కొలిక్కి వస్తే ఏపీ పరిధిలోని 100 కిలోమీటర్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొత్తం పనులన్నీ త్వరలోనే పూర్తై పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే, ఛత్తీస్‌గడ్, ఒడిశాలోని వివిధ ప్రాంతాలకు విశాఖపట్నం పోర్టు నుంచి సులువుగా కనెక్టివిటీ లభిస్తుంది.

# ఎస్‌బీఐ లో భారీగా అవకతవకలు

- రూ.13.71 కోట్లు గోల్‌మాల్
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**టి మీడియా,ఆగస్టు 23, మంచిర్యాల :**
ఎస్?బీఐ బ్యాంకులో రూ.13.71 కోట్ల విలువైన నగదు, బంగారం గోల్?మాల్? అయింది. మంచిర్యాల జిల్లా చెన్నూర్? ఎస్?బీఐ బ్యాంకు రెండవ బ్రాంచ్?లో ఈ సంఘటన జరిగింది. ఇవాళ పోలీసులకు బ్యాంక్? అధికారులు ఫిర్యాదు చేయడంతో మూడు రోజులుగా ఆడిట్? నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బ్యాంకులో జరిగిన అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి.బ్యాంక్? క్యాషీయర్?గా పని చేస్తున్న రవీందర్? పరారీలో ఉండటం ఈ వాదనలకు మరింత బలాన్ని చేకూర్చాయి. మొత్తం రూ.12.61 కోట్ల విలువ చేసే బంగారం, రూ.1.10 కోట్ల నగదు లెక్క తేలకపోవడంతో బ్యాంకు అధికారులు క్యాషీయర్? రవీందర్?తో పాటు మరో పది మంది అనుమానితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ దేవేందర్? తెలిపారు.పరారీలో క్యాషియర్ : ఇంకా పూర్తి వివరాలను సీఐ దేవేందర్? తెలిపారు. చెన్నూరు ఎస్?బీఐ శాఖలో అవకతవకలు జరిగాయని బ్యాంకు అధికారులు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు. మొత్తం రూ.13.71 కోట్లు విలువ చేసే బంగారం, నగదు మిస్? అయినట్లు అందులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇది అంతా క్యాషియర్? రవీందర్? ఆధీనంలోనే జరిగినట్లు తెలుస్తోందన్నారు. అతడు కూడా పరారీలో ఉండటంతో ఆరోపణలకు ఇంకా బలం చేకూర్చింది.అతడి కోసం సెర్చ్? ఆపరేషన్? చేస్తున్నామని, గాలిస్తున్నామని వివరించారు. అతడికి మరో 9 మంది సహకరించినట్లు సమాచారం. వారంతా జైపుర్? వంటి ప్రాంతాల్లో ఉన్నట్లు తెలుస్తోందని, వారిని అనుమానితులుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఖాతాదారులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అతడు పట్టుబడితే పూర్తి వివరాలు బయటకు వస్తాయని సీఐ తెలిపారు.

# వినాయక చవితి



నలుగుపిండి నుండి పార్వతిఅమ్మ
ఊపిరి పోయగ అవతరించినావు
తల్లి మాటను శిరసావహించి
మహాదేవుడుని ఎదిరించినావు
పల్లె పట్నం జనులంద నిను కొనియాడుతూ
స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు
దివి నుండి భువికి రావయ్య ఓ గౌరీ తనయా
పూలు మామిడి తోరణాలతో అలంకరించి
కుడుములు ఉండ్రాళ్లు నైవేద్యముగా పెట్టామయ్యా
రావయ్య ఓ గణపయ్య
విఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే
ఆశేస్సుల నియ్యవయ్యా
భక్తి శ్రద్ధ లతో చేసిన పూజలు అందుకొని
పర్యావరణాన్ని పరిరక్షించుకునే బుద్ధి నియ్యవయ్య
తల్లిదండ్రుల కంటే మించిన పుణ్యక్షేత్రాలు ఏమీ
లేవు అని భావించి వారి చుట్టూ ప్రదక్షిణలు చేసి గణనాథుడవయినావుజి
కుంజరము వక్త్రము తెచ్చి పెట్టగ నీవు గజాననుడవయినావు
మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
ఆదిపూజ్యుడికి అభివందనం
పార్వతీనందనుడికి ప్రియవందనం చేస్తూ
మీకు మీ కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు

**రచన శ్రీమతి మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**

# కమలాపురంలో అవగాహన సదస్సు

- సిఐ మురళి ఆధ్వర్యంలో
-ఎస్సై గుమ్మడి హరిత,



**టి మీడియా, ఆగష్టు 23, ముదిగొండ:** ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై గుమ్మడి హరిత, ఏఎస్ఐ శ్రీనివాసరావు , హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై గుమ్మడి హరిత మాట్లాడుతూ... సైబర్ నేరాలు, దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం, గ్రామంలో శాంతిభద్రతలను కాపాడుకోవడం అవసరమని తెలిపారు మరియు గ్రామ ప్రజలు మోటార్ వాహనాలు దొంగతనాలు, ఇసుక రవాణాలపై పోలీసులు దృష్టి సారించాలని కోరారు...



పండ్రేగుపల్లి లో ముదిగొండ పోలీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై గుమ్మడి హరిత

# ధర్మస్థల కేసులో కీలక మలుపు

- పారిశుద్ధ్యకార్మికుడు చిన్నయ్య అరెస్ట్
- చెప్పేవన్నీ అబద్ధాలేనని అధికారులు వెల్లడి

**టి మీడియా,ఆగష్టు 23,బెంగుళూరు :**
కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల కేసు కీలక మలుపు తిరిగింది. ధర్మస్థలలో వందల మృతదేహాలను తానే పూడ్చిపెట్టానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు సీ.ఎన్. చిన్నయ్యను, బెల్తంగడి కోర్టు 10 రోజుల సిట్ ప్రత్యేక దర్యాప్తు బృందం కస్టడీకి పంపించింది.మరోవైపు ధర్మస్థల సామూహిక ఖననం కేసు వెనుకున్న వ్యక్తులను (నెట్?వర్క్)?ను వెలికితీసేందుకు పోలీసులు కూడా ప్రయత్నిస్తున్నారని కర్ణాటక హెూంమంత్రి జి.పరమేశ్వర తెలిపారు.ఫిర్యాదుదారుడిని అరెస్ట్ చేశారన్నది నిజం. ప్రస్తుతం అతను సిట్? కస్టడీలో ఉన్నాడు. దర్యాప్తు కొనసాగుతున్నందున ఇప్పుడు ఎటువంటి సమాచారం ఇవ్వలేను. నేను సిట్? నుంచి మరింత సమాచారం తెలుసుకుంటాను. దీని వెనుక ఏ నెట్?వర్క్ ఉందో పోలీసులు కచ్చితంగా కనుగొంటారు" అని కర్ణాటక హెూంమంత్రి జి.పరమేశ్వర చెప్పారు.



### హిందూ దేవాలయాలపై పెద్ద కుట్ర జరుగుతోంది

మరోవైపు కర్ణాటక శాసనమండలిలో ప్రతిపక్ష నేత, బీజేపీ ఎంఎల్?సీ చలవాడి నారాయణస్వామి, ఈ కేసుపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. దీని వెనుక హిందూ దేవాలయాలను అపఖ్యాతి పాలుచేసే పెద్ద కుట్ర ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

### అన్నీ అబద్ధాలేనా!

దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. ఈ ధర్మస్థల పరిసరాల్లో 100కు పైగా శవాలు పూడ్చిపెట్టానని పారిశుద్ధ్య కార్మికుడు చెప్పాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు హత్యకు గురయ్యారని, వారి మృతదేహాలను తానే స్వయంగా పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నట్లు పేర్కొన్నాడు. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే అతను ఆ మృతదేహాల ఆనవాళ్లు చూపకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడని పేర్కొన్నారు. తరువాత అతనిని అదుపులోకి తీసుకొన్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారణ చేశారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి, చివరికి తనకు ఏమీ తెలియదని సదరు పారిశుద్ధ్యకార్మికుడు చేతులు ఎత్తేశాడని ఆయన తెలిపారు.

### ఆమెను కూడా అరెస్ట్ చేసే ఛాన్స్?

ఇక ఈ కేసులో తప్పుడు ఆరోపణలు చేసిన బెంగళూరు మహిళ సుజాత భట్‌ను కూడా అరెస్టు చేసే అవకాశం ఉంది. వైద్య విద్య చదివే తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థల వెళ్లి అదృశ్యమైపోయిందంటూ ఆమె ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తాను కట్టుకథ చెప్పానని ఆమె పేర్కొన్నారు. దీంతో శనివారం ఆమె ఇంటికి పోలీసులు వెళ్లారు. విచారణ అనంతరం సుజాత భట్?ను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నట్లు సమాచారం.

# ప్రజాస్వామ్యం డెఫిసిట్ లో ఉంది

- రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోంది
- -ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి.సదర్శన్ రెడ్డి

**టి మీడియా,ఆగష్టు 23ఢిల్లీ బ్యూరో :** మన దేశంలో ప్రజాస్వామ్యంలో లోటు ఉందని, రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలపై కూలంకషంగా మాట్లాడారు.ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వం తనకు ఎలా వచ్చింది అనే అంశం నుంచి, రాజ్యాంగ ప్రవేశికలోని 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాల చర్చ వరకు, నక్సలిజానికి మద్దతు ఇస్తున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ఆరోపణల వరకు, అనేక అంశాలపై జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మాట్లాడారు.



### గౌరవప్రదమైన అంశం!

ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడం చాలా గౌరవప్రదమైన విషయం అని జస్టిస్ రెడ్డి పేర్కొన్నారు. "మొదటిగా ఇది వైవిధ్యాన్ని సూచిస్తుంది. రెండోది నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మూడోది ఓటింగ్ బలం. మీరు కనుక ఓటింగ్ బలాన్ని విశ్లేషిస్తే జనాభాలో 63-64 శాతం కంటే ఎక్కువ మందికి నేను ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఇంతకంటే గౌరవం ఇంకేముంటుంది" అని ఆయన అన్నారు.
జాతీయ ఐక్యను ప్రతిబింబించేలా ఏకాభిప్రాయంతో ఉన్నత రాజ్యాంగ పదవులను భర్తీ చేయాలనే వాదన ఉంది. దీనిపై ఆయన మాట్లాడుతూ, "అవును. ఏకాభిప్రాయం ఉంటే బాగుండేది. అదే నేను కూడా కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నమైందని మీకు తెలుసు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ అనివార్యం అయ్యింది" అని అన్నారు.
'గతంలో అధికార, ప్రతిపక్ష నేతలు అనేక జాతీయ సమస్యలపై సమన్వయంతో ముందుకు వెళ్లేవారు. దురదృష్టవశాత్తు నేడు అది ఏమాత్రం కనిపించడం లేదు' అని జస్టిస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు

### ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగం!

'పార్లమెంట్?లో అంతరాయాలు తప్పనిసరి. కానీ అవి ప్రజాస్వామ్య ప్రక్రియలో అంతర్భాగంగా మారకూడదు' అని జస్టిస్? సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. "గతంలో లోటు ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ ఇప్పుడు 'ప్రజాస్వామ్యంలో లోటు' ఉంది. భారతదేశం రాజ్యాంగ ప్రజాస్వామ్యంగా కొనసాగుతోంది. కానీ ప్రస్తుతం ఆ రాజ్యాంగం ఒత్తిడిలో ఉంది. అందుకే 'రాజ్యాంగం దాడికి గురి అవుతోందా?' అనే అంశంపై డిబేట్ జరగాల్సి ఉంది" అని ఈ మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

### ఘర్షణ అలా ఉండాలి!

'ప్రజాస్వామ్యం అంటే వ్యక్తుల మధ్య ఘర్షణ కాదు, ఆలోచనల మధ్య ఘర్షణ' అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య సంబంధాలు బాగుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

### రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం!

"రాజ్యాంగాన్ని నేను సమర్థిస్తున్నాను. ఈ ప్రయాణం ఇలానే కొనసాగుతుంది. రాజ్యాంగాన్ని కాపాడడానికి, రక్షించడానికి నా వంతు కృషి నేను చేస్తూనే ఉంటాను. న్యాయమూర్తిగా నేను చేసిన ప్రమాణం అది" అని గువాహటి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్? రెడ్డి పేర్కొన్నారు.

### ఇది సిద్ధాంతాల మధ్య పోటీ

"ఉపరాష్ట్రపతి ఎన్నిక తనకు, ఎన్‌డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మధ్య జరిగే పోటీ కాదు. అది రెండు వేర్వేరు సిద్ధాంతాలకు మధ్య జరిగే పోటీ. రాధాకృష్ణన్ ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తి. నేను ఆ భావజాలానికి చాలా దూరంగా ఉంటాను. దానికి ఎట్టిపరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వను. ఎందుకంటే నేను ఉదారవాద రాజ్యాంగపరమైన ప్రజాస్వామ్యవాదిని. కనుక ఇది రెండు సిద్ధాంతాల మధ్య పోటీ అనివార్యం అయ్యింది" అని జస్టిస్ బి.సుదర్శన్? రెడ్డి స్పష్టం చేశారు.

### అంతరాయాలు సహజమే!

"పార్లమెంట్?లో అంతరాయాలు కలిగించడం చట్టబద్ధమైన రాజకీయ కార్యకలాపం. వాస్తవానికి ఇదే పార్లమెంటరీ పద్ధతి. 'అంతరాయం కలిగించడం అంటే ఒక రకంగా తమ అసమ్మతిని తెలియజేయడమే అని' గతంలో దివంగత బీజేపీ నేత అరుణ్ జైట్లీ కూడా అన్నారు. వాస్తవానికి మీరు మాట్లాడడానికి, మీ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అనుమతించకపోతే, అప్పుడు తమ అసమ్మతిని తెలపడానికి అంతరాయం కలిగించడం సమర్థనీయమే. అయితే ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలో ముఖ్యమైన అంతర్భాగం కావాలని నేను కోరుకోవడం లేదు" అని జస్టిస్ రెడ్డి స్పష్టం చేశారు.

### అమిత్‌షా విమర్శలపై స్పందన

సల్వా జుడుం తీర్పుపై కేంద్ర హెూంమంత్రి అమిత్? షా చేసిన విమర్శలను జస్టిస్? సుదర్శన్? రెడ్డి తిప్పికొట్టారు. "అమిత్?షాతో నేను నేరుగా ఘర్షణ పడాలని అనుకోవడం లేదు. సైద్ధాంతిక విభేదాలతో సంబంధం లేకుండా, ప్రతి పౌరుడి జీవితం, స్వేచ్ఛ, ఆస్తిని రక్షించడం న్యాయమూర్తిగా నాకున్న రాజ్యాంగబద్ధమైన విధి. సల్వా జుడుంపై ఇచ్చిన తీర్పు నా వ్యక్తిగతమైనది కాదు. అది సుప్రీంకోర్టు తీర్పు. సుమారు 40 పేజీలు ఉన్న ఆ తీర్పును అమిత్?షా చదవాలని నేను కోరుకుంటున్నాను. నిజానికి ఆయన తీర్పు చదివి ఉంటే, బహుశా నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేసుండేవారు కాదు. ఈ విషయంలో నేను చెప్పేది ఇంతే. ఏదైనా చర్చలో మర్యాద అంటూ ఒకటుండాలి. అందుకే ఇక్కడితో ఆ విషయాన్ని నేను వదిలేస్తున్నాను" అని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

### సోషలిస్ట్, సెక్యులర్- వివాదం

విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి అయిన జస్టిస్ రెడ్డి కుల గణనకు పూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్?, లౌకిక పదాలను చేర్చడాన్ని సమర్థించారు. ఈ పదాలు చేర్చకముందు రాజ్యాంగంలో అంతర్లీనంగా ఈ భావాలు ఉన్నాయని అన్నారు. "అత్యవసర పరిస్థితి ఉన్నప్పుడు 42వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగంలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు చేర్చిన మాట వాస్తవమే. అయితే తరువాత అధికారంలోకి వచ్చిన జనసంఘ్ కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం గుర్తుంచుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు.

### గాంధీ, నెహ్రూ, అంబేద్కర్

నేడు గాంధీజీ, నెహ్రూ, అంబేద్కర్? గురించి రకరకాల కథనాలు వస్తున్నాయి. దీనిపై జస్టిస్ రెడ్డి స్పందిస్తూ, "మీరు పైపైనే చూస్తే చాలా అపోహలు, అపార్థాలు వస్తాయి. కానీ వారు ముగ్గురూ గొప్ప ప్రజాస్వామ్యవాదులు, రిపబ్లికన్లు, వారు రాజ్యాంగ నీతి, నైతికతలను విశ్వసించారు. వారిని వేర్వేరుగా చూడడం దేశ ప్రయోజనాలకు మంచిది కాదు. ఒకరికి మద్దతు ఇవ్వడం, మరొకరిని వ్యతిరేకించడం, తప్పుడు కథనాల్ని సృష్టించడం దేశానికి ఏమాత్రం మంచిది కాదు" అని అభిప్రాయపడ్డారు.

# రిజర్వేషన్లు 50 శాతం మించకుండా

- కేసీఆర్ చట్టం తెచ్చారు
- పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా,ఆగష్టు 23,హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు.90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం



ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.